పాల్వంచ మున్సిపాలిటీ ఎన్నికలకు కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ, మార్చి 5: పాల్వంచ మున్సిపాలిటికీ ఎన్నికల నిర్వహణకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి భద్రాచలం వస్తున్న సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్తానన్నారు. సమావేశంలో సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, వినయ్, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గృహజ్యోతి బిల్లు తీసిన ఎమ్మెల్యే

కరెంటు బిల్లు తీస్తున్న ఎమ్మెల్యే జారే

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 5: మండలంలోని వినాయకపురంలో గృహజ్యోతి పథకంలో భాగంగా కరెంటు జీరో బిల్లును ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తీసి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల్లో గృహలక్ష్మి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు జ్యేష్ట సత్యనారాయణ చౌదరి, నల్లపు లక్ష్మీపతి, నరాల శ్రీను, జగదీశ్‌తోపాటూ పలువురు పాల్గొన్నారు.

వైద్యులు సమయాన్ని పాటించాలి : ఎమ్మెల్యే కోరం

వివరాలు అడుగుతున్న ఎమ్మెల్యే కోరం

ఇల్లెందు, మార్చి 5: వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలోని వార్డులను సందర్శించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాత్రివేళల్లో డాక్టర్లు విధిగా హాజరుకావాలని సూచించారు. ఆసుపత్రికి కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. వైద్యులు వెంకన్న, హర్షవర్ధన్, బన్సి, బావ్‌సింగ్, సింధు, అమృత్, హర్ష, అజ్మత్, ప్రదీప్తి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

చండ్రుగొండ, మార్చి 5 : రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు తీవ్రగాయాలైన ఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి... సుజాతనగర్ మండలానికి చెందిన తిరుమలరావు రమణ దంపతులు అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం వెళ్లి బైక్‌పై తిరిగి వస్తుండగా చండ్రుగొండ మండలం తిప్పనపల్లి వద్ద ఎదురుగా వస్తున్న వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలవ్వడంతో 108లో కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

మృతిచెందిన మావోయిస్టు వివరాల గుర్తింపు

కొత్తగూడెం క్రైం, మార్చి 5: ఛత్తీస్‌గఢ్‌లో ఇటీవల జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ మావోయిస్టు మృతిచెందాడు. మృతుడి వివరాలను మంగళవారం అక్కడి పోలీసులు ప్రకటించారు. తెలిసిన వివరాల ప్రకారం.. కాంకేర్ జిల్లా చోటేబేధియా అటవీప్రాంతంలో మూడు రోజుల క్రితం భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల్లో రమేష్ కురేటి అనే జవాను మృతిచెందాడు. ఇదే ఘటనా స్థలంలో భద్రతా దళాలు ఓ మావోయిస్టు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నాయి. మృతుడిని మావోయిస్టు దళ కమాండర్ నగేష్‌గా ఛత్తీస్‌గఢ్ పోలీసులు గుర్తించారు. మృతుడిపై రూ.10 లక్షల రివార్డ్ ఉందని ప్రకటించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **Palvoncha Branch** Rep. by its Branch Manager it is stated that **Smt. Burra Sai Sindhu,** w/o Burra Lokesh, aged : 27 years; R/o. 3-12, Tekula Cheruvu Village, Burgampad Mandal, Bhadradri Kothagudem District, is creating mortgage against her property shown below as security for the proposed trade loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 5 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

ACC Roofed house with a plinth area of 400 Sq.feet & L&B with a plinth area of 35.00 Sq.feet in house site of an extant of 847.63 Sq.yards relating to H.No. 3-2/1 situated at Tekula Cheruvu Village, H/o. Burgampad village and Mandal, Bhadradri Kothagudem District bounded by: **East:** House of Dasari Venkanna, **West:** Place of Burra Prasad, **North:** R & B Road, **South:** Land of Burra Rukmini.

P. GANESH BABU
ADVOCATE, KOTHAGUDEM
Cell: 9849246278
Kothagudem
Dt: 05-03-2024

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **Palvoncha Branch** Rep. by its Branch Manager it is stated that **Bandi Srinivasa Rao,** S/o. Nageswara Rao, aged : 34 years, occ: Private Employee, R/o. H.No. 7-1-20, Seetharampatnam, Palvoncha town and mandal, Bhadradri Kothagudem District, is creating mortgage against his property shown below as security for the proposed trade loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 5 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

RCC Building bearing H.No. 7-1-20/2 with a plinth area of 364 Sq.feet & ACC L&B with a plinth area of 50.00 Sq.feet in house site of an extant of 414.07 Sq.yards or 346.21 Sq.meters situated with in Palvoncha Municipal limits, at Seetharampatnam, Plavoncha town and mandal, Bhadradri Kothagudem District bounded by: **East:** House of Billa Venkata Ramana, **West:** House of Nama Gandhi, **North:** House of Nama Naresh **South:** Municipal Road.

P. GANESH BABU
ADVOCATE, KOTHAGUDEM
Cell: 9849246278
Kothagudem
Dt: 05-03-2024

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, **KOTTE SUNITHA KUMARI** CHANGED MY NAME AS **SALE SUNITHA** W/O. SALE SURESH, R/O. H.NO. 6-128/1, MAIN ROAD PINDIPROLU,THIRUMALAYAPALEM MANDAL, KHAMMAM DIST - 507183 KMM

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

అర్హులందరికీ గ్యారెంటీ పథకాల లబ్ధి

- కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 5 (నమస్తే తెలంగాణ) : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ గ్యారెంటీ పథకాల లబ్ధి చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి విద్యుత్‌శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వి, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హెడ్, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు, సాఫ్ట్వేర్‌లో వివరాల నమోదుపై జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన, జడ్పీ సీఈవో ప్రసూనరాణితో కలిసి జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వం రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. గృహజ్యోతి కింద ఎంపికైన లబ్ధిదారులకు జీరో బిల్లులు పంపిణీ చేస్తున్నామని, ప్రజాపాలన దరఖాస్తు సమయంలో వివరాలు సరిగ్గా నమోదు చేసుకొని దరఖాస్తుదారులు ప్రజాపాలన సేవా కేంద్రాల్లో సమర్పించవచ్చన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాల్లో వినియోగించే సాఫ్ట్‌వేర్ పనితీరును క్షేత్రస్థాయి

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక ఆల

సిబ్బందికి సంపూర్ణంగా వివరించాలన్నారు. సమావేశంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రణాళికలు రూపొందించాలి

కొత్తగూడెం అర్బన్, మార్చి 5: మున్సిపాలిటీల ఆదాయ, వ్యయాల నిర్వహణ కోసం బడ్జెట్ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పన, పట్టణ ప్రగతి అంశాలపై సమీక్షించారు. మున్సిపాలిటీల్లో ఆదాయ వ్యయాలను బేరీజు వేసి ఎటువంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా బడ్జెట్ తయారు చేయాలని సూచించారు. బడ్జెట్ ప్రకారం అజెండా తయారు చేసి కౌన్సిల్ ఆమోదం తీసుకోవాలని పేర్కొన్నారు. గత సంవత్సరం డ్రైయిన్లు, రహదారులు నిర్మాణానికి కేటాయించిన నిధులు, ఖర్చుల నివేదికలు అందజేయాలని కలెక్టర్ అన్నారు. ఇంటింటి నుంచి వ్యర్థాల సేకరణ ప్రక్రియ కొత్తగూడెంలో 72, పాల్వంచలో 81, ఇల్లెందులో 96, మణుగూరులో 62 శాతం జరుగుతుందని, తక్కువ సేకరణ జరుగుతున్న వార్డుల్లో ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. సమావేశంలో డీఆర్‌డీవో విద్యాచందన, కొత్తగూడెం, ఇల్లెందు, పాల్వంచ, మణుగూరు మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ ఆడిట్ అధికారులు పాల్గొన్నారు.

వాసవీ, వనితక్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

పాల్వంచ, మార్చి 5: పాల్వంచ వాసవీక్లబ్, వనిత క్లబ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా మున్సిపాలిటీ రోడ్‌లోని జీఎస్ కన్వెన్షన్ హాల్‌లో చలువాది ప్రకాష్ పెండ్యాల రోజాలక్ష్మి ఆధ్వర్యంలో తాటికొండ సురేశ్ సమక్షంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. గంగిశెట్టి జగదీశ్, గుమ్మడివెల్లి శ్రీనివాస్, దోసపాటి వెంకటేశ్వరరావు, వరప్రసాద్, దారా నరసింహారావు ప్రమాణ స్వీకారాన్ని జరిపించారు.

ఆలయాలు ముస్తాబు

అశ్వారావుపేట రూరల్, మార్చి 5 : మండలంలోని మామిళ్లవారిగూడెం, వినాయకపురం, నారంవారిగూడెం కాలనీల్లోని శ్రీమల్లేశ్వరస్వామి, శ్రీయంత్రరాజసహిత కాశేశ్వర స్వామి, కాశీనాథుని ఆలయాలను మహా శివరాత్రికి ముస్తాబు చేశారు. ఈ నెల 8 నుంచి శ్రీమల్లేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకుని 5రోజుల పాటు జాతర నిర్వహించనున్నారు.

అర్హులందరికీ ఉచిత విద్యుత్ : ఎమ్మెల్యే పాయం


అశ్వాపురం : గ్రామస్తులతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

అశ్వాపురం, మార్చి 5: అర్హులైన విద్యుత్ వినియోగదారులందరికీ గృహజ్యోతి పథకం వర్తిస్తుందని, 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడితే కరెంట్ బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అశ్వాపురంలోని ఎస్సీ కాలనీవాసులకు మంగళవారం ఆయన గృహజ్యోతి జీరో బిల్లులు అందించి మాట్లాడారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన

సారపాక, మార్చి 5: మోతే పట్టీనగర్‌లో ఐటీసీ సీఎస్ఆర్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించ తలపెట్టిన బస్‌షెల్టర్ పనులకుమ మంగళవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. 40 రోజుల్లో బస్‌షెల్టర్ పూర్తి చేసి గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మణుగూరు టౌన్, మార్చి 5: మణుగూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భవిష్యత్‌కు బంగారు బాట.. క్రీడా పాఠశాల

దమ్మపేట ఏటీడబ్ల్యూవో చంద్రమోహన్

క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఏటీడబ్ల్యూవో

పాల్వంచ రూరల్, మార్చి 5 : క్రీడా పాఠశాలలో విద్యార్థులకు ప్రవేశం లభించడం అదృష్టమని, వారి భవిష్యత్తుకు బంగారు బాట లాంటిదని దమ్మపేట ఏటీడబ్ల్యూవో చంద్రమోహన్ అన్నారు. మండలంలోని కిన్నెరసాని క్రీడా పాఠశాలలో 2024-25 సంవత్సరానికి గాను 5వ తరగతితో ప్రవేశానికి విద్యార్థుల ఎంపికను మంగళవారం ప్రారంభించారు. మొదటిరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి 200 మంది బాలబాలికలు హాజరయ్యారు. వారికి బ్యాటరీ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి గోపాల్‌రావు, క్రీడా ఉపాధ్యాయులు వెంకటనారాయణ, నాగేశ్వరరావు, హెచ్ఎం చందు, వెంకటేశ్వర్లు, హరికృష్ణ, రాంబాబు, రవి, కృష్ణారావు పాల్గొన్నారు.

భూ వివాదంలో ఘర్షణ : ముగ్గురికి గాయాలు

చండ్రుగొండ, మార్చి 5 : భూ వివాదంలో ఇరువర్గాల ఘర్షణలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి... అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన ఆళ్లకుంట రాధ కుటుంబానికి ఇదే గ్రామానికి చెందిన బాలక్రిష్ణ కుటుంబాలకు కొన్నేళ్లుగా ఓ ఇల్లు, ఇంటి స్థల విషయంలో వివాదం కొనసాగుతుంది. ఈ క్రమంలో మంగళవారం రాధతో పాటూ కుటుంబ సభ్యులు మాధవి, సాయి కలిసి వివాదస్థలంలో వెళ్లగా బాలక్రిష్ణ అతని కుటుంబ సభ్యులు అడ్డుకొని ఘర్షణపడ్డారు. రాధ, మాధవి, సాయిలకు తీవ్రంగా గాయాలవ్వడంతో 108 వాహనంలో కొత్తగూడెం ఏరియా తరలించి చికిత్స అందిస్తున్నారు. రాధ తలకు తీవ్ర గాయాలుకావడంతో పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

అశ్వారావుపేట, ఫిబ్రవరి 5 : ఆటో ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో చోటుచేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంనకు చెందిన మొల్లి కొండలరావు ద్విచక్ర వాహనంపై సత్తుపల్లి నుంచి అశ్వారావుపేట వస్తుండగా శ్రీరంగాపురం సమీపంలో ఆటో అదుపుతప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొండలరావు కుడి కాలు విరిగింది. గమనించిన స్థానికులు అంబులెన్స్‌లో చికిత్స కోసం అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సబ్సిడీ విద్యుత్‌కు దరఖాస్తులు

అశ్వారావుపేట టౌన్, మార్చి 5 : ఆరు గ్యారెంటీల్లో విద్యుత్ సబ్సిడీ పథకం కొంత మందికి వర్తించడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేయడంతో మండలంలో ఎంపీఈవో మంగళవారం లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండల పరిషత్ కార్యాలయంలో విద్యుత్ బిల్లు, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్‌తోపాటూ ప్రజాపాలన దరఖాస్తు రసీదును అధికారులకు అందించాలని కోరుతున్నారు.

లక్ష్మీదేవిపల్లి ఎస్‌హెచ్‌వోగా ట్రైనీ ఐపీఎస్

లక్ష్మీదేవిపల్లి, మార్చి 5: లక్ష్మీదేవిపల్లి ఎస్‌హెచ్‌వోగా ట్రైనీ ఐపీఎస్ అధికారి విక్రాంత్ కుమార్ సింగ్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. 2022 బ్యాచ్ ఐపీఎస్ అధికారి విక్రాంత్ కుమార్ సింగ్ ఢిల్లీకి చెందిన వారు. మూడు నెలల పాటు ఆయన ఇక్కడ ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు నిర్వహిస్తారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాలు, సూచనల మేరకు శాంతి భద్రతల రక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

నాగుపాము పట్టివేత

కొత్తగూడెం అర్బన్, మార్చి 5: మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు రామవరం ఎస్‌సీబీ నగర్‌లో బరిగెల ప్రవీణ్ ఇంటి సమీపంలో తాచుపాము రావడంతో ప్రాణధార ట్రస్టు నిర్వాహకుడు, మున్సిపల్ స్నేక్ రెస్క్యూ సంతోష్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన అక్కడికి చేరుకొని పాముని పట్టుకున్నారు.

స్నేహభావంతో క్రీడల్లో రాణించాలి

బహుమతులు అందజేస్తున్న జీఎం పర్సనల్ బసవయ్య

కొత్తగూడెం సింగరేణి, మార్చి 5: స్నేహభావంతో క్రీడల్లో రాణించాలని జీఎం పర్సనల్ బసవయ్య అన్నారు. సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో వర్క్‌పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ వార్షికోత్సవాన్ని ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించారు. క్రీడా, సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

అశ్వారావుపేట టౌన్, మార్చి 5: విద్యార్థులు కష్టపడి చదివి స్థానాలకు చేరుకోవాలని ఎస్సై శ్రీరాముల శ్రీను అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఏ లైవ్ యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. హెచ్ఎం హరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంట పొలాల సందర్శన

టేకులపల్లి, మార్చి 5: కిష్టారం గ్రామంలో పంట పొలాలను జిల్లా వ్యవసాయశాఖ అధికారి వేల్పుల బాబూరావు మంగళవారం సందర్శించారు. స్థానిక మండల వ్యవసాయశాఖ అధికారి అన్నపూర్ణతో కలిసి పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.

సంక్షిప్తం

దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 5 : గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలో డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజేశ్వరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు, గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వెబ్‌సైట్‌లో టీజీయూజీసీఈటీ 2024 నోటిఫికేషన్‌ను సందర్శించాలని, ఈ నెల 2 నుంచి ఏప్రిల్ 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 28వ తేదీన కామన్ ఎంట్రెన్స్ టెస్టు ఉందని చెప్పారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కొత్తగూడెం టౌన్, మార్చి 5: నియోజకవర్గంలో అర్హులైన 135 మంది లబ్ధిదారులకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు.

సాంకేతిక విధానాలపై అవగాహన

లక్ష్మీదేవిపల్లి, మార్చి 5: రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించనున్నారని జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు మంగళవారం ప్రకటనలో తెలిపారు.

తప్పడు పత్రాలను రద్దు చేయాలి

పాల్వంచ, మార్చి 5 : మున్నూరు కాపు కులస్తులకు జారీ చేసిన తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలని, జారీ చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని తెలంగాణ మున్నూరుకాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ డిమాండ్ చేశారు. పాల్వంచ తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేసి మాట్లాడారు.

సెక్యూరిటీ అధికారికి సన్మానం

రామవరం, మార్చి 5: సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి మణుగూరుకు బదిలీ అయిన సందర్భంగా మంగళవారం ఉద్యోగులు, అధికారులు సన్మానించి వీడ్కోలు పలికారు. వీకే 7షాఫ్ట్ మైన్ నుంచి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్‌గా వచ్చిన జే.శంకర్‌కు స్వాగతం పలికారు.

మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

ఇల్లెందు రూరల్, మార్చి 5: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఈ నెల 7న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ అన్నారు. మంగళవారం వైసీవోఏ క్లబ్‌లో మహిళా ఉద్యోగులతో మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించామన్నారు.

యువతి ఆత్మహత్య

టేకులపల్లి, మార్చి 5: తలనొప్పి తట్టుకోలేక యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం చోటుచేసుకున్నది. టేకులపల్లి ఎస్సై సైదా రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. తొమ్మిదోమైలుతండా పంచాయతీ కోటల్ల గ్రామానికి చెందిన మోక్కాళ్ళ వెంకటేశ్వర్లు-కవిత దంపతుల కుమారై రమ్య(19) డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. కొన్నిరోజులుగా అనారోగ్య సమస్యలు తాళలేక మంగళవారం ఇంట్లో ఉరేసుకుంది. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

పాల్వంచ, మార్చి 5: మండలంలోని జగన్నాథపురం వద్ద మంగళవారం టిప్పర్ ఢీకొని జూలూరుపాడు మండలం బచ్చలకోయగూడేనికి చెందిన జక్కుల నరసింహారావు(40) అక్కడికక్కడే మృతిచెందాడు. అదే గ్రామానికి చెందిన గూడపాటి రాముకు తీవ్ర గాయాలయ్యాయి. నరసింహారావు, రాము బైక్‌పై అశ్వాపురం మండలంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో తోగ్గూడెం మెటల్ క్వారీ నుంచి టిప్పర్ రహదారి ఎక్కుతూ వీరి బైక్‌ను వేగంగా ఢీకొట్టింది. పాల్వంచ రూరల్ ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దళారుల దోపిడీని అరికట్టాలి

ఇల్లెందు రూరల్, మార్చి 5: ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో దళారుల దోపిడీని అరికట్టాలని అఖిల భారత రైతుకూలీ సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర నాయకుడు తుపాకుల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఇల్లెందు ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంలో మంత్రి తుమ్మల క్యాంప్ కార్యాలయం ముట్టడికి వెళ్లిన నాయకులను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు.

తాగునీటి సౌకర్యం కల్పించాలి

ఇల్లెందు రూరల్, మార్చి 5 : సీఎస్‌పీ బస్తీవాసులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి అబ్దుల్ నబి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ధన్‌సింగ్, ఎంపీపీ చీమల నాగరత్నమ్మకు వినతిపత్రం అందించారు. ధరావత్ రాందాస్, వీరస్వామి, కమల పాల్గొన్నారు.

దాసాంజనేయుడికి పంచామృతాభిషేకం

దుమ్ముగూడెం, మార్చి 5: లక్ష్మీనగరంలోని దాసాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఇంటింటి పల్స్‌పోలియో తనిఖీ

బూర్గంపహాడ్, మార్చి 5: మోరంపల్లిబంజర పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో మంగళవారం జరిగిన ఇంటింటి పల్స్‌పోలియో కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి బాలాజీనాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యసిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యటనలో సీహెచ్‌వో నాగభూషణం, పీహెచ్‌సీ వైద్యులు ఉన్నారు.

టెండర్ల ప్రక్రియ పరిశీలన

భద్రాచలం, మార్చి 5: ఉమ్మడి జిల్లాల్లోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పన, సామగ్రి పంపిణీకి భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో జరుగుతున్న టెండర్ల ప్రక్రియను మంగళవారం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ పరిశీలించారు. నాణ్యమైన వస్తువులను తక్కువ రేట్‌కు కోట్ చేసిన వారికే పంపిణీ బాధ్యతలు అప్పగిస్తామని స్పష్టం చేశారు. టెండర్లు చేజిక్కించుకున్న తర్వాత నాసిరకమైన సామగ్రిని సరఫరా చేస్తే ఏజెన్సీదారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు

భద్రాచలం, మార్చి 5: ఖమ్మం, భద్రాద్రి జిల్లాల పరిధిలోని గిరిజన గురుకుల విద్యాలయాల్లో 6, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్‌లాగ్ ఖాళీల భ